www.aiche.org/ccps

# Process Safety Beacon

http://www.aiche.org/CCPS/Publications/Beacon/index.aspx

**Messages for Manufacturing Personnel**

This issue sponsored by ioMosaic
www.iomosaic.com

## వృత్తిపరమైన భద్రతను మరువకండి!

మార్చి 2014

### సంఘటన

ఇటీవలె ఒక బికాన్ రీడర్ ఒక సంఘటనను పంపించారు. అదే ఈ నెల బికాన్‌గా విషయం అయినది. ఒక కర్మాగారములో ఎవ్వరూ ఆభరణాలను ధరించకూడదని నిబంధన ఉంది. ఒక ఉద్యోగి వేలికి ఉంగరం ధరించి పనిచేస్తూ ఉన్నాడు. ఒకసారి అతను ట్రక్కు నుంచి దిగుతూ ఉండగా, అతని వేలికి ఉన్న ఉంగరం తగులుకొని, అతని ఉంగరం వేలు తెగిపోయింది.

ఇది అత్యంత ప్రమాదకరమైన ప్రమాదం ఆ ఉద్యోగి తన జీవితాంతం అతనిని పై ప్రభావం చూపుతుంది. ఈ సంఘటన ఒక బికాన్‌కు విశిష్ఠమైన సంఘటనగా ఎందుకనగా ఇది ఉత్పత్తికి సంబంధించినది కాదు కనుక. అయినప్పటికీ ఈ సంఘటన మనకు అన్ని అంశాలలో భద్రతపై కేంద్రీకరించాలని, వృత్తిపరమైన, ఉత్పత్తిపరమైన భద్రతలు కలిసి ఉంటాయి. వ్యక్తులు ఎత్తైన ప్రదేశాల నుండి పడవచ్చు, మెట్లమీద నుంచి పడవచ్చు, పదునైన పరికరముల వల్ల గాయాలు కావచ్చు, క్రింద పడుతున్న వస్తువుల వల్ల గాయాలు కావచ్చు, ఇవేకాకుండా ఇతర రకాల యొక్క గాయాలకు ఆస్కారం ఉంది. ఇవన్నీ కూడా ఆ ఆవరణలో గల సాంకేతికపరమైన ఉత్పత్తి ప్రమాదాలు కావు. కానీ ఈ ప్రమాదాల వల్ల కూడా మనుష్యులకు గాయాలు అయి, ఆ గాయాలు ఉత్పత్తికి చెందిన గాయాలతో సమానం.

బికాన్ సాధారణంగా ఉత్పత్తి ప్రక్రియలో ఎదురయ్యే సంఘటనల గురించి దృష్టి సారిస్తుంది. అయితే వృత్తిపరమైన భద్రతను కూడా ఎప్పుడూ అశ్రద్ధ చెయ్యొద్దు.భద్రమైన పని ప్రదేశం కోసం మనం వృత్తిపరమైన మరియు సాంకేతిక పరమైన భద్రతలపై ప్రభావితమైన కార్యక్రమాలను చేపట్టాలి.

ప్రక్కన ఉదహరించిన చిత్రం ఎంతో సందర్భోచితమైనది, పైన ఉదహరించిన సంఘటనకు సరిపోలినది. హెరోల్డ్ లోయిడ్ అనే నటుడు తన చిత్రాలలో అనేక పోరాట సన్నివేశాలలో నటించాడు. అతను తన చేతిని చేతి బొటన వ్రేలిని, కొన్ని వేళ్ళను ప్రమాదంలో పోగొట్టుకున్నాడు. కూడా. ఇది నాలుగు సంవత్సరాల క్రింద జరిగిన సినిమా షూటింగ్‌లో జరిగింది.



Harold Lloyd hangs above the streets of Los Angeles in a famous scene from the 1923 silent film comedy classic "Safety Last"

### మీకు తెలుసా ?

- వృత్తిపరమైన భద్రత ప్రమాదాల నివారించడానికి అనువైన విధి విధానాలను అమలు చేయటం ద్వారా వ్యక్తులకు / ఉద్యోగుల భద్రతను ప్రాణాలను కాపాడవచ్చు.
- ఉత్పత్తిలో భద్రతా నియమకాలు. అగ్నిప్రమాదాలను నివారించడానికి, ఎదుర్కొనడానికి పేలుళ్ళను నిరోధించడానికి, హానికర రసాయనాలు బయటికి రాకుండా చూడడానికి,
- ఇతర రకములైన భౌతిక, రసాయనిక ప్రమాదాలను అరికట్టడంపై దృష్టి పెడుతుంది. ఉత్పత్తిలో భద్రతలో ప్రమాదాలు చాలా పెద్దవిగా ఉండి, ఎక్కువ మనుషులకు పర్యావరణమునకు, ఆస్తిని హాని చేస్తుంది.ఒక పెద్ద ప్రమాదము పరిసర ప్రాంతాలను కూడా హాని చేస్తుంది.
- కొన్ని ప్రమాద సంఘటనలు ఉత్పత్తి మరియు వృత్తిపరమైన భద్రతా అంశాలు కలిగి ఉన్నాయి. ఉదా : వేడి ఆవిరి కలిగి వున్న పైపున తెరవడం వంటి చర్యవలన విదజల్లిన వాయువు వలన పైపు ఫిట్టర్‌కు గాయం అవ్వవచ్చు, అది ఒక పెద్ద అగ్ని ప్రమాదానికి గాని, పేలుటకు గాని దారి తీయవచ్చు.

### మీరు ఏమి చేయగలరు?

- కర్మాగారాలలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఉత్పత్తిపరమైన, వృత్తిపరమైన భద్రత రెండిటిపై దృష్టిపెట్టడం మరువరాదు.
- భద్రతా సాంప్రదాయాలను, మరియు వైఖరి, ఆపరేషన్స్‌ల యందు క్రమశిక్షణ భద్రతా పని విధానాలు, పరిష్టమైన భద్రతా ప్రణాలకను అనుసరించడం ద్వారా వృత్తిపరమైన, ఉత్పత్తి ప్రక్రియపరమైన ప్రమాదాలను విజయవంతంగా అధిగమించవచ్చు.
- వృత్తిపరమైన భద్రతా నియమాలను పెంచుతూ పోతున్నారు అంటే మీ ఉత్పత్తి / సాంకేతిక ప్రక్రియలో – లోపాలు ఉన్నట్లుగా గుర్తించాలి మరియు అనుకున్న స్థాయిలో అది పనిచేయడంలేదని గుర్తించాలి.
- మీ కర్మాగారపు సాంకేతిక ఉత్పిత్తి ప్రక్రియలో భద్రతా నియమాలను, వ్యక్తి యొక్క పని భద్రతా నియమాలను పూర్తిగా అర్థం చేసుకోండి, దాంట్లో మీ భాద్యతను అర్థం చేసుకోండి.
- మీరు మీ కర్మాగారపు భద్రతా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, మీ తోటి కార్మికులను కూడా ఉత్సాహవంతంగా పాల్గొనేలా చేయండి.

**ఉత్పత్తి ప్రక్రియ పరమైన భద్రత - వృత్తిపరమైన భద్రత రెండూ అవసరమని గుర్తించండి!**

AIChE © 2014. All rights reserved. Reproduction for non-commercial, educational purposes is encouraged. However, reproduction for the purpose of resale by anyone other than CCPS is strictly prohibited. Contact us at ccps_beacon@aiche.org or 646-495-1371.

The Beacon is usually available in Arabic, Afrikaans, Chinese, Czech, Danish, Dutch, English, French, German, Greek, Gujarati, Hebrew, Hindi, Italian, Japanese, Korean, Malay, Marathi, Norwegian, Persian, Polish, Portuguese, Romanian, Russian, Spanish, Swedish, Telugu, Thai, Turkish, and Vietnamese.